# వెన్నెల పాటలు

[వీనిని సేకరించినది శ్రీ దేవగుప్తాపు వెంకటరమణమూర్తి పంతులు గారు. వీనిని స్త్రీలు గుమికూడి వెన్నెలలో కూర్చుని పాడుకొంటారు. ప్రతి పాదానికి చివర 'వెన్నెలా' అని చేర్చుకొని చదవాలి.]

అప్పుఘంటికితమ్ముడెన్నెలా
చుట్టమూయొచ్చె నే
బాగున్నావాతమ్ముడు
బాగున్నానే అప్ప
పగడాలు చెవ్వజోడు
పంచదిగాడీ
ముత్యాలు ముసకాలు
ముంజూటి నేశెనే
అద్దమూ బిళ్ళొంటి
అరుగుకొమ్మెక్కనే ౧
దాహములు వేశెనే
దప్పికీయవె అప్ప
పచ్చన్న పచ్చన్న
పందిళ్ళ క్రిందనే ౨
పాపరావే పాప
నానల్ల పాపా
మీయమ్మ తమ్ముడనె
మీమేన మామనే
దాహములు వేసెనే
దప్పికీయవె పాప ౩
వారిదొడ్డి లున్నాది
గంగసారీ బావి
గంగశిరి సిగులూ
గరివిల్ల తోడనే ౪
ప్రొద్దోయి తీశేరు
బొల్లావుపాలే
సందపుడు తీశేరు
చారావు పాలే
యమకలను తీశేరు
యల్లావు పాలే

యీపాలు ఆపాలు
గూనలో పోశెనే ౫
అలికినా పొయ్యిలో
అగ్గిరాదేశెనే
నిమ్మపండూవంటి
నిప్పెక్కతేశెనే
నేరేడు పండొంటి
నీలాలు పోశెనే ౬
పొంగొచ్చినా పాలు
పొన్నపువ్వూఛాయ
ఉడకొచ్చినా పాలు
ఉల్లిపువ్వూ ఛాయ ౭
మొల్లాలు కుదుటికీ
మెల్లగా దించెనే
వారివద్దున్నాది
చిట్టి శ్రీముంతతో
ముత్తెమూ పాలల్లో
ముంచి యెత్తీనాది
ఏదుమ్మ పాలల్లొ
ఎత్తిముంచీనాది ౮
ఇదిగోను ఓమామ
యిందవోయ్ ఓమామ
అందుకో ఓమామ
దాహ మందూకోమ్మి ౯
దరిమీద దించెనే
నీలాలు కళ్ళకే
నిండెనే నిద్దురలు
వాలారు కళ్ళకీ
వచ్చెనే నిద్దురలు ౧౦
అప్పరో మాయప్ప

మముగన్న అప్పవే
మంచమెయ్యే అప్ప
నాకు మంచామెయ్యి
పచ్చన్న పచ్చన్న
పందిళ్ళ క్రిందనే
పసుపుల్లు నూరేటి
పందిళ్ళ క్రిందనే ౧౧
నాముద్దు కూతురూ
నీ మేనకోడలూ
కంచాలుతోమేటి
కాంత కోడల్లోయి
ముంతలూ తోమేటి
ఉవిదకోడల్లోయి ౧౨
పాపరావే పాప
నాపాప రావే
మీఅమ్మ తమ్ముడనె
నీ మేనమామనే
మంచమెయ్యే పాప
మంచి మంచామెయ్యి ౧౩
ఏనుగుల సాలల్లో
వేతునోయి మామ
ఏనుగుల శబ్దాలు
రావే నిద్దురలూ
గుర్రాల సాలల్లో
వేతునోయి మామ
గుర్రాల శబ్దాలు
రావే నిద్దురలూ
దంపుళ్ళ సాలల్లో
వేతునోయి మామ
దంపుళ్ళ శబ్దాలు

రావే నిద్దురలు
ఏడుమేడల కోసను
గాలిమేడుండునే
వెయ్యే మంచములు
గాలిమేడల్లోను
మంచమేశిందోయి
గాలిమేడల్లోను ౪
మంచమేశిన పాప
మళ్ళి రాబోతేను
కుచ్చుల్లకొంగొట్టి
కూర్చుండబెట్టినే
పయ్యాద కొంగొట్టి
పట్టి లాగీనాడే ౧౫
మాఅమ్మ తమ్ముడా
మాకు మేనామామ
ఒదిలియ్యి ఓమామ
ఒదిలియ్యి కొంగులూ
ఒదలవోయి ఓమామ
నాచెంగు ఒదలవోయి
పిల్లులకి పాల్పోశి
మళ్ళీ వస్తాను
మళ్ళీ రాపోతేను
మాఅమ్మ తోడోయి
పిల్లులకి కూడోశి
మళ్ళీ వస్తాను
మళ్ళీ రాపోతేను
మాబాబు తోడోయి
కుక్కలకి కూడోశి
మళ్ళీ వస్తాను

[మిగతా ౧౩౩-వ పేజీలో

## వెన్నెల పాటలు

౧౦౪-వ పేజీ తరువాయి.

మళ్ళి రాపోతేను
మా చెల్లెలాతోడు
భోజనంబులుచేశి
మళ్ళీ వస్తాను
మళ్ళీ రాపోతేను
మాఅన్నఅర్జునుతోడు ౧౬
ఆమాట విన్నాడు
చెంగులొాదిలేశాడు ౧౭
యింటివద్దకు వెళ్ళి
తలను వాలేశెనే ౧౮
పాపరావే పాప
నానల్ల పాపా
యీాడు జోడులవారు
నిన్నేమ నన్నారు ౧౯
యీాడు జోడులవారు
నన్నే మననులేకు
మనఅమ్మ తమ్మాడంట
మన మేనమామంట
ఢిల్లి ఢిల్లీనుంచి
దేవగిరీ నుంచి
మంచ మేశిన పాప
మళ్ళిరాబోతేను
కుంచుల్ల కొంగొట్టి
కూర్చుండబెట్టేనే
పయ్యెద కొంగొట్టి
ప్రక్క కూర్చోబెట్టి
ఎవరితోడనినమా
వదిలినాడూ కాడూ
పిల్లులికి పాల్పోశి
మళ్ళివస్తానంటె
ఒదలవోయి ఓమామ
నాచెంగు వదలవోయి
కుక్కలికి కూడోశి

మళ్ళీ వస్తాను
మళ్ళి రాపోతేను
మాఅన్న అర్జునతోడు
నీతోడు అంటేను
కొంగు లొాదిలేశేను ౨౦
చెల్లెలన్నామాట
అన్న లాలాకించి
పాపమాటాలించి
భీమన్న ఆలాకించి ౨౧
పాప కాటి కలన్ని
భీమన్నా బెట్టినే
పాపబొట్టులన్ని
భీమన్న బెట్టెనే
పాపగాజూలన్ని.
భీమన్నా పెట్టెనే
పాప వడ్డానగలు
వాళ్ళన్న వుంచూకునే
పాప బట్టాలన్ని
వాళ్ళన్న కిట్టెనే
పాప గాజూలన్ని
వాళ్ళన్న తొడుగుకూనె
పాప వుంగిరములు
వాళ్ళన్న వుంచుకునే
పాప మట్టీలన్ని
భీమన్న పెట్టుకుని
పాప ముడిచినకొప్పు
వాళ్ళన్న ముడుచుకూనే
పాప దొడిగిన రవికె
వాళ్ళన్న దొడిగే
నిండు నూరాకత్తి
చేతబట్టుకూనే ౨౨
మామ ఓయిమామ
మముగన్న మామా

తలువుతియ్యొ మామ
నీవుతియ్యావోయి ౨౩
పాపమాటలు కావు
భీమన్నా మాటలు
భీముడానుకాను
పాపనీ ఔదునోయి
నమ్మకపోతే ఓయిమామ
నాకాటుక చూడవోయి
పాప మాటలుకావు
భీమన్నామాటలు
నమ్మకపోతే ఓయిమామ
నాబొట్టు చూడావోయి
నమ్మకపోతే ఒయిమామ
నాగాజులు చూడవోయి
పాప మాటలుగావు
భీమన్నా మాటలు
భీమన్న కానోయి
పాపనోయి ఓమామ
నమ్మకపోతే ఓయిమామ
నాకోక చూడవోయి
పాపమాటలుగావు
భీమన్నామాటలు
నమ్మకపోతే ఓయిమామ
నాముట్టెలే చూడవోయి
పాప మాటలుగావు
భీమన్నమాటలే ౨౪
వెన్ను విప్పూకూని
యింట్లోకి దిగినాడే
గుండెమీద గూర్చొని
కత్తిచే బూనెనే
కత్తిచేతనుబూని
ఒక్క వేటున వేశె
మామ నెత్తురులన్ని
యేరులై పారెనే
వారిమామ నెత్తురులూ

కాల్వలై పారెనే ౨౫

* * *

నోమి నోమల్లార
నోమన్నలారా
దొడ్డదీ దేశమూ
అది మన్న దేశమూ
రాజ్యంబు ఏలెనూ
రాముడే ఆరాజు
దేశంబు లేలేనూ
దేవుడే ఆరాజు ౨౬
అలిమీాద ఆరాజు
ఆశలే పుట్టేయి
పెండ్లియీాడారాజు
ప్రేమలే పుట్టేయి ౨౭
ఇల్లాలు లేనిల్లు
ఇటికిగుళ్ళాబోలు
పురుషుడు లేనిల్లు
పులుల పొద యనవచ్చు
బాలల్లూ లేనిల్లు
బ్రంహ్మపట్నము బోలు ౨౮
పైనంబులై నాడు
పట్నంపు రాజేమి ౨౯
షీకాయపుల్సులే
శిరసుకీ మర్దనలూ
తలయూర స్నానాలు
ఆరాజు చేసెనే
సంపెంగ నూనెలే
చంపలకు రాసెనే
బంగారు పన్నెలతో
పాపిటలు దిద్దెనే
నున్నగను తలదువ్వి
నూనెముళ్ళేశెనే
జారుగా ముళ్ళేశి
జట్టుముడి వేశెనే
కొప్పు నున్నగదువ్వి

కొప్పుపై దిగనాడి
వ్రేళ్ళ వుంగారములు
ఆముద్దు టుంగరము
కాయ పంచలచాపు
కట్టుకున్నారే
సిందువర సూరకత్తి
మొలను తగిలించెనే
బంగారు వరకత్తి
బాకు మొలనేశెనే
చుట్టెనే తలపాగ
సూర్యుండు మెచ్చగా ౩౦
రాజెక్కు అంబారి
ఏనుగా ముస్తాబు
ఏనుగుకి ముస్తాబు
ఏమేమి చేసేరే
నాల్గుకాళ్ళకి నాల్గు
గజ్జెలే కట్టేరు
తోకకును దొండాకు
గుత్తులే గుచ్చేరు
వుద్దాన్ని వలగజ్జి
పేరులే వేసేరు
వీపు వింజామరలు
వివరముగ వేసేరు
బొడ్డునా భోగపతి
గంటలే కట్టేరు
రెండుకొమ్ముల రెండు
దివిటీలు కట్టేరు ౩౧
ఏనుగను ఎక్కెనే
పట్నంపు రాజేమి ౩౨
వుల్లి తోటలుదాటి
పూళ్ళన్ని దాటెనే
పసుపుతోటలు దాటి
పట్నములు దాటెనే
చెరుకుతోటలు దాటి
చేలన్ని దాటెనే
ఘనముగా పండేటి
గంటిచేను దాటెనే
ఘనముగా పండేటి
పల్లిచేను దాటెనే
సొగసుగా పండేటి
చోడిచేను దాటెనే
ఎర్రంగ పండేటి
ఎర్ర గులివిందలే
వరుసగా వుండేటి
వరిపొలము దాటెనే
ఏనుగులు మేసేటి
వెంపల్లు దాటెనే
గుఱ్ఱాలు మేసేటి
గుజ్జంగి దాటెనే
దబ్బతోటలుదాటి
దాలెమ్ములేదాటి
నిమ్మతోటలుదాటి
అవినారితోటలే
గొరుగు గుడ్డెలుదాటి
గోదావరులు దాటి
ప్రియముగా అమ్మేటి
పిప్పళ్లుదాటెనే
గురివిందలే దాటి
గోరింటలే దాటి
కాకుల్లు దూరని
కారడవిదాటెనే
చీమల్లు దూరని
చిట్టడివి దాటెనే
పాముల్లు దూరన్ని
పాలడవి దాటెనే
గెద్దగోరింటడవి
పెద్దడవి దాటెనే
అడవులూ గింధాలు
అవికొన్ని దాటెనే
కొండలు కులగిరులు
కొంతవరకూ దాటె
పసుపుతోటలు దాటి
పట్నముల కొచ్చెనే
అరటితోటలు దాటి
అందనూ పట్నములు ౩౩
చిన్న వీధులు తిరిగి
పెద్ద వీధులు తిరిగి
అన్ని వీధులు తిరిగి
అందమగు వీధులే
సంసారి వీధులికి
సాని వీధులకెళ్లి ౩౪
ఏడుగురు సానులే
ఏకమై పాడుదురు
సానులను చూచెనే
అంబారి దిగినాడు
అంతలో పెదసాని
రాజువద్దకు వచ్చి ౩౫
ఏ దేశము మీది
ఏ రాజ్యము మీది
ఎందునుంచి వచ్చేరు
ఏమిపని కొచ్చేరు ౩౬
దొడ్డదీ దేశమే
అది మన్నె దేశమే
పెండ్లిమీదను నాకు
ప్రేమలే గల్గేను
ఆలిమీదను నాకు
ఆశలే గల్గేను
ఇల్లాలు లేనిల్లు
ఇటికిగుళ్ళాబోలు
పురుషుడూ లేనిల్లు
పులులపొద యనవచ్చు
బాలల్లూ లేనిల్లూ
బ్రంహ్మపట్నము బోలు
చిన్నవారలు లేక
చింతనొందీనానే ౩౭
పెండ్లి పెద్దలు లేని
పెండ్లిండ్లు అవుతవా
కాలు మట్టెలు లేని
కాంతలూ ఎవరయ్యా
బాసికము గట్టుటకు
బ్రాహ్మణుడను నేనూ
దేశంబు లేలనూ
దేవుడను నేనయ్యా
రాజ్యంబు లేలనూ
రాముడను నేనయ్యా ౩౮
ఆమాట విన్నాడు
చెయిబట్టుకున్నాడు
చెయ్యి బట్టూకోని
చింత దీరూకొంనె
ముఖమువంకా జూచి
ముద్దు బెట్టూకొనె
సతిపతియు గలసెనే
సంతోషముగ నుండె
అంబారిపై నెక్కి
అపుడు వెంచేసెనే ౩౯

* * *

నోమి నోమల్లార
నోమన్నలారా
వెలమ దేశమునుంచి
వెలమరాజూవచ్చె
మన్నె దేశమునుండి
మన్నెరాజూ వచ్చె ౪౦
ఉంగరాల సాలల్లో
బొంగరాలాడేరు
ఆడిన రాజులూ
ఆలిమీ దాడేరు ౪౧
గిరిదీసి గిరిలోను
బొంగరాల్పెట్టేరు
మన్నెరాజు బొంగరము
గిరిమీద పడ్డాది

వెలమరాజు బొంగరము
అంతిరాన్ని తిరిగింది ౮౦
తేవయ్యా మనిరాజు
తెమ్మి నీ ఆలిసీ ౮౩
నిబ్బరాపోయ్యేను
నిలువు నీరై పోయి
చదురుమీద మన్నెరాజు
చతికిళ్ళ బడ్డాడు
మన్నిరా జప్పుడూ
మరియింటి కెళ్లేను ౮౪
వాకిటను వారమ్మ
వడ్లెండ బెట్టింది
వడ్లవద్ద వారమ్మ
కాపులే వున్నాది ౮౫
యింటికీ మన్నిరాజు
రాక వెళ్ళిపోయే ౮౬
వెలమ పిల్లల్లార
వెలమ బాబుల్లార
మీరంద రొచ్చేరు
మన్నిరాజూ వోడి ౮౭
అన్యకారి మన్నిరాజు
వాడ రిపోనూ
పాపకారి మన్నిరాజు
వాడు పాడై పోను
వెలమ దేశమునుంచి
వెలమరా జొచ్చెనే
మన్నె దేశమునుంచి
మన్నెరాజూ వచ్చె
ఉంగరాల సాలల్లో
బొంగరా లాడేరు
ఆడినా రాడక
ఆలిమీ దాడేరు
భూము లాడరాదా
తోట లాడారాదా
తోటలాడకపోతే

కోట లాడారాదా
అన్యకారి మన్నిరాజు
ఆలి నోడీనాడే ౮౧
ఆనాటు విన్నాది
తల్లి శోకించింది ౮౨
వుసుండి గంగమ్మ
వాకళ్ళ కొచ్చింది
అత్తరో మాయత్త
ఉత్తమాపు కన్నరో
ఊరకే మాయత్త
ఊరక శోకిస్తావు ౯౦
కోడలా గంగమ్మ
కోవలీ వినుమమ్మ
వెలమరాజు మన్నిరాజు
బొంగరా లాడేరు
వెలమరాజు బొంగరము
అంతరా న్నాడింది
మన్నిరాజు బొంగరము
మధ్యనే పడ్డాది
బొంగరము లాటకూ
నిన్ను ఓడిపోయే ౯౧
ఆపాటి మాత్రమున
అరవ శోకించెదవా
ఏడువకు ఏడువకు
ఏడువకు మాయత్త ౯౨
మన్నిరాజు బండెక్కి
మరి బయలు దేరింది ౯౩
పులితోటలు దాటి
పూళ్ళన్ని దాటెనే
సొగసుగా పండేటి
చోడిచేనూ దాటె
ఘనముగా పండేటి
గంటిచేనూ దాటె
వరుసగా పండేటి
వరిచేను దాటెనే

గుజ్జుగా పండేటి
గుజ్జంగి దాటెనే
ప్రియముగా గోరికేటి
పిప్పళ్లు దాటెనే
యుద్రంగ పండేటి
గురివింద దాటెనే
పిచ్చికలు దూసని
పీచడవి దాటెనే
కాకుల్లు దూరని
కారడవి దాటెనే
గెద్దల్లూ దూరనీ
పెద్దడవి దాటెనే
ఏనుగులు మేసేటి
వెంపళ్లు దాటెనే
పనసతోటలు దాటి
పట్నాలు కొచ్చింది
ఆపట్న మందూన
గంగనే దించేను ౯౪
ఆకలీ అవుతుందే
అన్నములు పెట్టవే ౯౫
బండివాని మాటలే
బాల ఆలించింది ౯౬
ముతకసరి బియ్యములు
మూడడ్లు కడిగింది
ఆకుసరి బియ్యములు
ఆరడ్లు కడిగింది
సన్నసరి బియ్యములు
చాలగా కడిగిందీ
అల్లాడు రువ్వల్లు
అగ్ని రాదేశింది
ఉల్లితొరలావంటి
ఊకపై బోశింది
నేరేడు పండొంటి
సీలాలు పోశింది
ఊసుకొచ్చె అన్నములు

ఉల్లిపొరలా ఛాయ
కాగనే అన్నములు
కలవపువ్వుల ఛాయ
పొంగొచ్చె అన్నములు
పొన్నపువ్వుల ఛాయ
మల్లెల్ల గరిటెలతో
మెల్లంగ చూచింది
పొయిలపై అన్నములు
మెల్లగా దించెనే
జాజూలా సిబ్బెసి
జల్లునా వార్చెనే ౯౭
అంతరాన్ని పాకేటి
కాకినీ చూచింది
మా వారికీ చిన్న
కబురు చెపుతావటవే
నడచేటి కాళ్ళకీ
అందె వేయిస్తాను
పాకేటి రెక్కలకు
పచ్చ లేయిస్తానే
కాకిమూతికి రెంకు
లేఖలే కట్టింది
నీవెళ్లే త్రోవలో
పాలసత్రము గలదు
పాలసత్రమువద్ద
నిలువకుము నిలువకుము
నీవెళ్ళే త్రోవల్లో
జామితోటా వుంది
జామితోటలు పద్దా
జామపండ బోకమ్మా
మాఅమ్మ చెరగేటి
చేటపై వాలుగా
మా బాబు దున్నేటి
దుక్కిపై వాలుగా
మావదెన వండేటి
వంటపై వాలుగా

నా అన్న చదివేటి
చదురుపై వాలుమాగిల
దున్నేటి వారి బాబు
దుక్కిపై వాలెనే
కాకి మెడనూ రెండు
లేఖలూ విప్పి చే
కొడుకురా ఓకొడుకారా
ననుగన్న కొడుకా
గంగ లేఖల్లాగ
వున్నాయి చదువుమాగిర
బాబురా ఓ బాబు
మముగన్న తండ్రీ
యిక నేమి వున్నాది
మనరథము క్రుంగింది
యిక నేమి వున్నాది
జగము యేమున్నాది
వెలమరాజు మన్నెరాజు
బొంగరాలాడేరు
బొంగరాలాటకీ
గంగ నిచ్చేశేరు ౬౧
నీళ్లు త్రాగాకుండ
నిలవకుండా వెళ్లె
పాలు త్రాగాకుండ
పరుగెత్తి వెళ్ళెనే
వెన్న దినాకుండ
వెను జూడకను వెళ్ళే
కూడు దినాకుండ
కూర్చోక వెళ్ళె
నలుగురూ అన్నల్లు
లఘువుమీదా వెళ్ళే ౬౧
గంగినూ తెచ్చెనే
ఒక ఇంటిలో వుంచె ౬౨
ఓరోరి మంగలీ
ఇంటిగల మంగలీ
పండుగకు మన్నిరాజు
రమ్మనమని చెప్పు ౬౩
అప్పుడే వెళ్ళేను
మన్నిరాజు వూరికీ ౬౪
అల్లంత దూరమున
మంగలిని జూచెనే
అమ్మలో నా అమ్మ
మముగన్న తల్లిరో
అత్తవారి వూర్నించి
మనిషి వస్తున్నాడు
గంగ నడుగూతారు
ఏమేమి చెప్పుదునె ౬౫
కొడుకురా ఓకొడుక
ననుగన్న కొడుకా
గాలివానవచ్చి
గంగెళ్ళిపోయింది
యిటువంటి పల్కులూ
బొంకురా ఓకొడుక ౬౬
ఓరోరి మంగలీ
ఏల వచ్చినావూ ౬౭
అత్తవారి వూరిలో
పండుగలు దెచ్చేరు
గంగనీ మిమ్మల్ని
కలసి రమ్మన్నారు ౬౮
మూడు వేళ్ళ భటువులూ
ముద్దు టుంగరములూ
అయిదు వేళ్ళకి అయిదు
ఆనందముగ బెట్టె
సంపంగినూనెలే
చంపలకి వ్రాశెనే
బంగారు పన్నెలతో
పాపిట్లు దిద్దెనే
నున్నగా తలదువ్వి
నూనె ముళ్లేశెనే
చదురుగా తలదువ్వి
జారుముళ్లేశెనే
కొప్పు నున్నగదువ్వి
కొప్పు దిగనాడెనే
కొప్పుపై బంగారు
గుప్పె దిగనాడెనే
చుట్టేను తలపాగ
సూర్యుంను మెచ్చంగ
పెట్టెను తిరుమణీ
పేడివ్వ కుండగను
చేతికీ విలువైన
కడియములూ వేశెనే
కాయ పంచలజోడు
కట్టుకున్నాడే
పగడాలు చెప్పుజోడు
కాలికి తొడిగనే.
ముత్యాలు మునకాలు
ముంజేతి బట్టెనే ౬౯
అరటితోటలు దాటి
అందుకొనె పట్నాలు ౭౦
అల్లంతదూరమున
బావమరుదులు జూచె
మీరొక్కరొచ్చేరు
గంగ రాలేదేమి ౭౧
గాలివానలు వచ్చి
గంగెళ్ళి పోయింది
గాడుపులే వచ్చి
గంగెళ్ళి పోయింది ౭౨
పాలోశి వారికత్తి
పదును పట్టించేరు
మానోశి వారికత్తి
నున్నంగ నూరేరూ
నెయిబోశి వారికత్తి
నేర్పుగా నూరేరు
బంగారు కత్తులే
మొలను దోపీనారు ౭౩
పూలతోటల్లోను
గావితీయించేము
బావిమాచోద్దాము
బయలుదేరు మనే ౭౪
నలుగురూ అన్నల్లూ
వెనుకనూ వున్నారూ
మన్నిరా జొక్కడిని
ముందు నడిపించెదరు ౭౫
అప్పు డేమన్నాది
గంగ అన్నలతోను ౭౬
అన్నరో మాయన్న
నలుగు రన్నల్లార
నా చేతి గాజులూ
చెల్లగొడతారా
నాకళ్ళ కాటుకలు
కారగొడతారా
నానొష్ఠ కుంఖములు
నేల గల్పుతారా
అన్నలారా రండి
మా అన్నలారా ౭౭
మానలుగ రన్నలది
నాలుగూ వంతులే
చెల్లెలా గంగమ్మ
నీది అంతావంతే ౭౮
వెధవ చేతులతోను
ఏలాగు వుందునే ౭౯
ఆమాట విన్నారు
తిరిగి వచ్చీనారు ౮౦
మన్నిరాజు వూరికీ
నాడె వెళ్ళిపోయె
నోమి నోమల్లార
నోమన్నలారా ౮౧

Printed at the Andhrabhumi Printing Works, 36 Mukatal Street. Vepery P.O, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B A.

1941వ సంవత్సరంలో ఆంధ్రభూమి నెలవారీ పత్రికలో ప్రచురించబడ్డ వెన్నెల పాటలు ఇక్కడ చూడవచ్చు. ఇలాటి ఆణిముత్యాలు ఎన్నో ఎన్నెన్నో చదువరులకు అందుబాటులోకి తెచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడెమీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలతో

విడివిడిగా ఉన్న ఈ ఆణిముత్యాలు ఒక పి.డిఎఫ్ గా మార్చి మరింతమందికి అందుబాటులోకి తీసుకుని రావటమే తప్ప కాపీరైటు హక్కుల ఉల్లంఘన ఉద్దేశం లేదనీ, లాభాపేక్ష / ధనార్జన ఉద్దేశమంతకన్నా లేదనీ సవినయంగా తెలియచేసుకుంటూ - ఈ వ్యాసం ఇక్కడ, ఇలా అందుబాటులో ఉంచటానికి అభ్యంతరాలు ఎవరికైనా ఉంటే తప్పక తెలియపర్చండి. క్షమాపణలతో వెంటనే తొలగిస్తాను.

భవదీయుడు

మాగంటి వంశీ మోహన్

http://www.maganti.org/